అడల్ట్స్ ఓన్లీ

# మల్లె మొగ్గ


**కోలపల్లి ఈశ్వర్**

"అరేయ్.. మల్లెమొగ్గొ[స్తు]ందిరా.."

"అదిగోరా మల్లెమొగ్గ"

"ఓ పిల్ల జాజిమల్లెరా ఓ.. బ్యూటీ అంటే బ్యూటీరా"

వారు నాకు వినిపించాలనే అ టున్నారో, చాటుగా మాట్లా
డుకుంటున్నారో తెలియదుగానీ- ేను చెవులు రిక్కించి ఉండ
డంతో ఆ మాటలన్నీ నాకు వీ లకు విందు
చేస్తున్నాయి. అలాంటి మాటలు కామెంట్స్
వినడం నాకు గొప్ప ఆనందాని వ్వడమే
కాదు, కించిత్ గర్వాన్ని కూడ కలిగి
స్తాయి.



వయసు ఇచ్చిన నునుపుతో ఆకర్ష ణీయంగా, కాస్తోకూస్తో అందంగానే కనిపించే అమ్మాయిలు క్యాంపస్‌లో అక్కడక్కడ కనిపిస్తున్నారు. కానీ వారెవరికీ లేని గుర్తింపు నాకుంది. అంతమంది అమ్మాయిలు అక్కడే తార ట్లాడు తున్నా పట్టిం

చుకోని అబ్బాయిలు, నేను గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే ఉలిక్కిపడి, పెదాలు తడుపుకుంటూ విరహగీతాలు పాడుతుంటారు. నేను 'కాలేజీ బ్యూటీ'ని మరి!

అలాంటి గుర్తింపు ఏ అమ్మాయ ౖనా
కోరుకుంటుంది. అలాంటి మాటలు వినా ుకుం
టుంది. అందుకే అంత అందం ఇచ్చిన దేవుడికి
నేను అప్పుడప్పుడూ కృతజ్ఞతలూ చె కుంటూ
ఉంటాను.

అయితే కాలేజీ బ్యూటీని పట్టుకుని ారంతా
నా పేరుతో 'నీరజ' అనో, లేక 'నీరూ' అ పిలవ
కుండా 'మల్లెమొగ్గ' అని ఎందుకు పిల ్నారో
తెలియని కుర్రాళ్లు, తెలిసిన కుర్రాళ్లను ుగుతుంటారట.
వారంతా నన్ను 'మల్లెమొగ్గ' అని ి చేందుకు కారణం తలుచు

కుంటుంటే, ఇప్పటికీ నాకు నవ్వొస్తూ ఉంటుంది.

ఇంటర్ వరకూ ఉమెన్స్ కాలేజీలో చదివిన నేను డిగ్రీకొచ్చేసరికి, కో-ఎడ్యుకేషన్ ఉన్న కాలేజీలో చేరాల్సివచ్చింది.

కాలేజీకొస్తున్న మొదటిరోజు మమ్మీ జడ నిండా మల్లెపూలు తురిమి "వెళ్ళవే" అంది నవ్వుతూ.

"నేను వెళ్ళేది కాలేజీకి. పెళ్ళికో-పేరంటానికో కాదు" నేను పూలు తీసేయబోయాను.

"నాకు తెలుసు" మమ్మీ నన్ను వారించింది. "అసలు నేను నీకు మల్లెపూలు పెట్టి కాలేజీకి ఎందుకు పంపుతున్నానో తెలుసా?" రహస్యం చెపుతున్నట్టు ముఖం ముందుకు పెట్టింది.

"ఎందుకు?" కళ్లింతగా చేసుకుని అడిగాను.

మమ్మీ చెప్పింది. "ఈ కాలం ఆడపిల్లలంతా జీన్స్ ప్యాంట్లు, సల్వార్ కమీజులు వేసుకుని, జుట్టు విరబోసుకుని కాలేజీ కొస్తుంటారు. వాళ్ళ ఫ్యాషన్లు చూసి కుర్రాళ్లు వెర్రెత్తిపోయి వెంటపడి అల్లరి చేస్తుంటారు.. వాళ్ళందరి మధ్యా నువ్వు లంగా, ఓణి వేసుకుని, తల లో మల్లెపూలు పెట్టుకుని ఒద్దికగా ఉన్నావనుకో, నీ జోలికి ఎవ్వరూ రారు. నీకు కుర్రాళ్ల అల్లరి బాధ తప్పుతుంది."

"ఏంటి మమ్మీ! కుర్రాళ్లు వెంటపడేలా చేసుకోనే కాలేజీ అమ్మాయి బ్రతుకూ ఒక బ్రతుకేనా?" కానీ ఆలోచిస్తే అమ్మ చెప్పిన మాటల్లోనూ కొంత నిజమున్నట్టనిపించింది. అప్పటివరకూ ఉమెన్స్ కాలేజీలో చదివినదానిని కాబట్టి, వెళ్లే కాలేజీలో కుర్రాళ్ల రాగింగ్ భరించటం కష్టం. అందులోనూ నేను అందగత్తెనని నాకు తెలుసు. నా ఫ్రెండ్స్ కూడా ఆ మాట పదే పదే అంటూంటారు.

అందుకే మొదట కాస్త 'ఒద్దికయిన అమ్మాయి' అనే ఇంప్రెషన్ కలిగించేందుకు, మల్లెపూలు పెట్టుకుని, లంగా ఓణీలో అచ్చ తెలుగు పిల్లలా కాలేజీలో అడుగుపెట్టాను నేను. అంతే సినిమా థియేటర్‌లోని అరుపులు కేకలు సినిమా స్టార్ట్ రావడంతోనే ఒక్కసారిగా ఆగిపోయినట్టు- కాలేజీ క్యాంపస్ పిన్‌డ్రాప్ సైలెన్స్ అయిపోయింది.

ఆ నిశ్శబ్దం మధ్య ఎవరో అన్నారు. "వ్వా! క్యా ఫిగర్ హై" మరో మూల నుండి వినిపించింది.

'కార్తీకములో మంచులో తడిసిన మరుమల్లె
మా కాలేజీలో అడుగిడిన ఈ సిరిమల్లె'

వాడెవడో భావకవితలు వ్రాస్తూ ఉండి ఉండవచ్చుననుకున్నాను నేను. అంతే కాదు, ఓరగానే చుట్టూ గమనించాను. వారంతా ఓ షాక్‌లో నుండి తేరుకుంటున్నట్టు, అప్పుడప్పుడే ఈ లోకంలోకి వస్తున్నారు.

అసలు నేనిలా ఉంటే రెస్పాన్స్ రాదనుకున్నాను. కానీ ఇంత గొప్ప ప్రతిస్పందనా? నాకు చాలా ఆనందం కలిగింది. వెంటనే భయం వేసింది కూడా. ఇప్పుడు వాళ్ళంతా నా వెంటపడతారా? నిజంగానే అలా జరిగితే?!

అయితే అదృష్టవశాత్తు అలా జరగలేదు. ఒకడు నన్ను ఫాలో కాబోతే, మరొకడు వాడి చెయ్యి పట్టుకుని చెప్పాడు.

"వద్దురా అసలే మల్లెమొగ్గలా ముద్దుగా, అమాయకంగా ఉంది. మనం మొదటిరోజే వెంటపడితే భయపడి రేపటినుండి కాలేజీకి రావడం మానేసినా ఆశ్చర్యం లేదు. కాస్త మల్లెమొగ్గని అలవాటు పడనివ్వు."

అలా ఆ పేరుమాత్రం నాకు స్థిరపడిపోయింది. మల్లెమొగ్గ!

ఇప్పటికీ నేను కాలేజీలో అడుగుపెడితే చాలు అందరూ 'మల్లెమొగ్గ' అని పిలుస్తారు. నేనే మా కాలేజీ మొత్తానికి సెంటరాఫ్ అట్రాక్షన్.

క్లాస్‌రూమ్ వైపు నడిచాను నేను.

కారిడార్‌లో నుండి రూమ్ వైపు తిరుగుతుండగా, చప్పున ఎదురయ్యాడు అతడు. అదిరిపాటుతో అతడు వెనకడుగు వేయకుంటే నా గుండెలు మెత్తగా అతడి ఎదకు హత్తుకుని ఉండేవేమో!

రమేష్ తడబడి "సారీ" అన్నాడు.

నేను గమ్మత్తుగా నవ్వాను. "ఎందుకు?"

"నేను..నేను మిమ్మల్ని చూడలేదు. తలదించుకుని వస్తున్నాను, అందుకని.."

"డాష్ ఇవ్వబోయానంటారు. అందుకని సారీ అంటారు. అంతేనా?"

"అవును అంతే."

"కానీ మీరు 'సారీ' చెప్పేంత తప్పు చేయలేదని నా అభిప్రాయం."

"అదేంటండీ, ఒక ఆడపిల్లకు, మరో అబ్బాయి డాష్ ఇవ్వడం తప్పు కాదని ఎందుకనుకుంటున్నారు?"

"మామూలుగా తప్పేమోగానీ, ఆడపిల్ల ఇష్టపడితే మాత్రం తప్పు కాదు" అనేసి వడివడిగా నా సీటు దగ్గరికి వెళ్ళిపోయాను. అక్కడికెళ్ళాక తలతిప్పి చూస్తే రమేష్ నోరు తెరచుకుని అక్కడే నిలబడి ఉండటం కనిపించింది. నవ్వుకుని నా సీట్లో కూర్చున్నాను.

నా బెంచ్‌మేట్ లీల నన్ను, రమేష్‌ని మార్చి మార్చి చూశాక అడిగింది. "ఏమిటే రమేష్ నీవైపు అలా చూస్తున్నాడు."

ఆమె ముఖంలో అదోలాంటి అనుమానం. అయినా పక్కవారి అనుమానాలతో నాకేం పని?...నిజంగా రమేష్ అంటే నాకదో ఇంట్రస్ట్. కాలేజీకి నేను సెంటరాఫ్ అట్రాక్షనయితే, నాకు మాత్రం రమేష్ అట్రాక్టివ్‌గా కనిపిస్తాడు. అట్రాక్టివ్‌గా కనిపించాడంటే, అతడు 'హీమాన్' లాంటి పర్సనాలిటీ కాదు. సన్నగా పొడుగ్గా, కాస్త అందంగానే ఉంటాడు. కాకపోతే క్లాస్ ఫస్ట్ స్టూడెంట్ తను. నేను మాత్రం తను ఫస్ట్‌క్లాస్ స్టూడెంటని ఇష్టపడటం లేదు. ఎందుకో తెలియదు తను నాకు బాగా నచ్చాడు.

★ ★ ★

నా క్లాస్‌మేట్ రాగిణి చెప్పిన మాట వినడంతోనే నాలో కలిగిన భావమేమిటో నాకే తెలియదు. బాగా తరచి చూస్తే నా 'అహం' దెబ్బతిన్నదని అర్థమయింది. అంతేగా మరి-కాలేజీ బ్యూటీని నన్ను కాదని రమేష్ నా బెంచ్‌మేట్ లీలతో తిరగడమా? అందరూ నావెంట పడుతూంటే, నేను అతడి వెంట పడుతున్నానని అర్థమయ్యేలా చేసినా కూడా, ఆ రమేష్ నా కాలిగోటికి కూడా సరిపోని లీల వెంట పడటమేమిటి? వట్టి పిచ్చివాడిలా ఉన్నట్టుంది.

అతడు పిచ్చివాడు కావచ్చు-వెర్రివాడు కావచ్చు, నేను మాత్రం రమేష్‌ని వదలదలచుకోలేదు. ఏం చేయాలి?

నాకు చాలా 'గొప్ప ఐడియా' వచ్చింది.

★ ★ ★

"బర్త్‌డే పార్టీకి ఎవర్నీ పిలవలేదా నీరజా" రమేష్ ఇల్లంతా కలియజూస్తూ అడిగాడు.

"లేదు" అన్నాను నేను నవ్వుతూ.

"అదేంటి?" అతడి ముఖంలో ఆశ్చర్యం కొట్టొచ్చినట్టు కనిపించింది.

"అనవసరమైన వారందర్నీ పిలవటం నాకిష్టం లేదు."

"అంటే నేను అవసరమైన వ్యక్తినేనన్నమాట" అతడి ముఖంలో అదోలాంటి ఉత్సాహం కదలాడింది.

"య్యా" అన్నాను. "రండి! ఇల్లంతా చూద్దురు."

ఇల్లంతా చూశాక "మీ మమ్మీ డాడీలు ఇంట్లో లేరా?"

"లేరు. ఓ పెళ్ళికి అటెండ్ అయ్యేందుకు ఉదయమే వరంగల్ వెళ్లారు. వచ్చేసరికి బాగా పొద్దుపోవచ్చు" చెప్పాను. అసలు మమ్మీ డాడీలు ఉండరని తెలిసాక కదా, ఈ బర్త్‌డే అరెంజ్ చేసింది. పుట్టినరోజు కాని పుట్టినరోజు-నాలో నేనే నవ్వుకున్నాను. అప్పటికి మేమిద్దరం బెడ్‌రూమ్ దగ్గరగా ఉన్నాం. అతడు ఆ బెడ్‌రూమ్‌లోకి తొంగి చూసి "ఈ బెడ్‌రూమ్ ఎవరిది? నీదా-మీ మమ్మీ డాడీలదా?" ప్రశ్నించాడు.

"నాదే."

"చాలా నీట్‌గా ఉంది..అరె, మంచి బుక్స్ కూడా ఉన్నట్టున్నాయ్" అతడు గది లోపలికి నడిచాడు.

నాకు మరింత హుషారొచ్చేసింది. రోగి కోరిందీ, వైద్యులు ఇచ్చిందీ ఒకటేనన్నట్టు ఉంది నా పరిస్థితి. ఇతడిని బెడ్‌రూమ్‌లోకి ఎలా పిలవాలో అర్థం కాక తికమక పడుతుంటే, తనే వెళ్లాడు... థాంక్ గాడ్..నేనూ అతడి వెనకే బెడ్‌రూమ్‌లోకి అడుగుపెట్టాను.

"కూర్చో రమేష్" బెడ్ చూపిస్తూ చెప్పాను.

"వన్ మినిట్" అతడు షెల్ఫ్‌లోని బుక్స్ మొత్తం చూసి అందులో ఒక పుస్తకం తీసి చేత పట్టుకుని బెడ్ మీద కూర్చున్నాడు. నేనూ ఓ చివర కూర్చున్నాను.

"ఇది చాలా మంచి పుస్తకం తెలుసా నీరజా" అతడు పుస్తకంలోంచి చప్పున నావైపు ముఖం తిప్పడంతో నా ముఖం అతడి ముఖానికి అంగుళం దూరంలో కనిపించింది.

అసలే నావి విశాలమైన కళ్ళు. ఆ పైన కోటేరు లాంటి ముక్కు. కాస్త దిగువన దొండపండు లాంటి ఎర్రటి పెదవులు..దొండపళ్లు అంత అంత దగ్గరగా ఉంటే ఎవరికైనా కొరక బుద్ధేస్తుంది.

రమేష్ మాత్రం తడబడి ముఖం తిప్పుకున్నాడు. తిరిగి పుస్తకంలో తలదూర్చి నావైపు చూడకుండానే "మనం హాల్లోకి వెళ్దామా నీరజా" అన్నాడు.

నా అహం మరింతగా దెబ్బతింది. అసలేమిటి తడు తనేమయినా అపర ప్రవరాఖ్యుడిననుకుంటున్నాడా!

## సాయంకాలం టీ సేవిస్తే...

టీ తాగుతూ సాయంకాలాలు గడపడం చాలా మందికి అలవాటు. ఈ అలవాటున్న వారి ఎముకలు బలిష్టంగా ఉంటాయని డాక్టర్లు అంటున్నారు. మెనోపాజ్‌కు చేరువలో వున్న మహిళలలో ఎముకలు, కండరాలలో కలిగే మార్పులను టీ



ప్రభావితం చేసి ఆరోగ్యంగా ఉంచుతుందని ఇంగ్లాండ్‌కు చెందిన డాక్టర్లు చెబుతున్నారు. ఈ మేరకు వారు కొందరు మహిళలపై పరిశోధనలు కూడా చేశారు. టీలో వుండే కెఫైన్, ఇతర రసాయనాలు ఎముకలకు బలాన్నిస్తాయని, అలిసిపోలసిన వారు రోజుకు నాలుగు కప్పులు టీ సేవించటం మంచిదని వారు సూచిస్తున్నారు. ముఖ్యంగా మెనోపాజ్ దశలో వున్న మహిళలు సాయంకాల సమయాలలో తేనీటిని సేవించడం ఆరోగ్యకరం అని వారంటున్నారు.

-ప్రియ

లేకపోతే అందరూ మల్లెమొగ్గని ఒక్కసారి ...తే చాలు, జీవితమంతా ఆ అనుభూతితో బ్రతికెయ్యొచ్చు అనుకుంటుంటే, ఇ... కి కోరి దగ్గరవుతూ-మనసులోని కోరిక అర్థమయ్యేలా ప్రవర్తిస్తున్నా అర్థం చేసుకో... డా అదోలా ప్రవర్తిస్తాడేంటి? కాస్త కోపం కూడా వచ్చింది.

''రమేష్'' అన్నాను.

అప్పటికే ఏదో ఊహ నా వళ్లంతా ఝల్లుమ... చేసింది. నా 'అహాన్ని' తృప్తిపరచుకోవడానికే కావచ్చు. కాని నేనూహించినట్టు ఇ... గితే-తొలిసారిగా మగస్పర్శ అంటే ఏమిటో చూడబోతున్నాను.

రమేష్ నావైపు చూడకుండానే ''ఊ'' అన్నా...

''రమేష్! నా బర్త్‌డేకి గిఫ్ట్‌గా ఏమిస్తావ్?''

''ఈరోజు సన్‌డే కదా! షాపులేమీ లేవు... కావాలో చెపితే రేపయినా తెచ్చిస్తాను.''

అప్రయత్నంగానే నా కళ్లలోకి మత్తు వచ్చేసి... అతడి స్పర్శకు నా చేయి మెల్లగా వణకసాగింది. ఎంతయినా తొలిసారి మగస్పర్శ... 'అహం' దెబ్బతినకపోతే నేనింతగా దిగజారి ఉండనేమో! ఛీ! ఛీ! దిగజారడమేమి... నాకిష్టమయిన రమేష్‌ని నా సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నాను.. మా పెళ్లికి త... ్త జరిగేది ఇప్పుడే జరిగేలా ప్లాన్ చేశాను. ఇందు లో తప్పేముంది?

''రమేష్! ఈరోజు నీనుండి నేను ఏదో ... సాధారణమయిన గిఫ్ట్ కోరుకోవాలని లేదు.''

''మరి?'' అతడి కనుబొమలు ముడివడ్డా...

ప్రవరుడి ముందు వరూధినే నిర్లజ్జగా మ... ...విప్పింది. చంద్రుని విషయంలో తారనే ముందడుగేసింది. మరి నేనెంత? నాలో ... త వేగం ఎలా వచ్చిందో తెలియదు. ఒక్క ఉదుటున పైకి లేచి అతడి పెదవులకు, న... ...దవులూ అద్దాను. నేనలా పైకి లేవటంతో, నా బరువు ఊహించని అతడికి పట్టు... ...ంది. అలాగే విరుచుకుని వెనక్కు బెడ్‌మీద పడ్డాడు, అతడిమీద నేను. అతడు ... ఆ ఉలికిపాటులో ఆధారం కోసం కాబోలు నా నడుమును గట్టిగా పట్టుకున్నాడు.

ప్రవరుడి లాంటి రమేష్‌లో చలనం మొదల... ...ందని మాత్రం నాకర్థమయింది. నా నడుము చుట్టూ ఉన్న అతడి చేతులు మెల్ల... ...గా పైపైకి పాకసాగాయి. మొదట భుజాలు, నడుము, జఘనం... అతడితోపాటు ...నేను వివశత్వం లోనికి జారుకుంటున్నాను. అంతర్లీనంగా నా 'అహం' కాసింత చ... ...బడుతున్నట్టుంది. లేకపోతే కాలేజీ బ్యూటీని నన్ను కాదని 'లీల' వెంటపడతాడా!... ఇంక నా కొంగు పట్టుకుని తిరుగుతాడు. నేను ఇష్టపడినవాడిని ఎలాగయితేనేం న... ...సొంతం చేసుకోబోతున్నాను.

నా చెవులకు బాజా భజంత్రీలు వినిపిస్తున్నా... ...యి. నా కన్నుల ముందు ఓ అద్భుత దృశ్యం కదలాడుతోంది.

నా బెడ్‌రూమ్‌లోని గాలి మమ్మల్ని చూసి ఉ... ...రి పీల్చడం ఆగిపోయినట్టు-ఆచోట గాలి స్థంభించిపోయింది. నా బెడ్ ఎదురుగా ఉ... ...ఫోటోలోని 'న్యూడ్ కిడ్'లాగే మారిపోతున్న నన్ను చూసి, రమేష్ నా చెవిలో మెల్ల... ...గొణిగాడు. ''మల్లెమొగ్గా! నువ్విప్పుడు బర్త్‌డే బేబీలాగే ఉన్నావ్''

నేను మరింత సిగ్గుతో అతడిని అల్లుకుపోయాను.

★ ★ ★

మర్నాడు కాలేజీలో లీలతో అన్నాను. ''ఏంటి రమేష్‌కి, నీకు మధ్య లవ్ ఏదో నడుస్తుందని విన్నాను.''

లీల మాట్లాడలేదు. కాస్త సిగ్గుపడ్డట్టు తలొంచుకుంది.

''చూడు లీలా! నువ్వింక రమేష్‌ని మరిచిపోవడం మంచిది.''

లీల చప్పున తలెత్తి నా ముఖంలోకి చూసింది. నేను క్షణమాలోచించాక చెప్పాను. ''లీలా.. నేనూ రమేష్‌నే ఇష్టపడ్డాను. ఆ విషయం అతడికీ తెలియజేసాను. అందంతో పోల్చుకుంటే నేను నీకన్నా గొప్పదాన్ని. అందుకే అతడు ఒప్పుకున్నాడు.''

ఆ క్షణం ఆమె ముఖంలో కదలాడిన భావమేమిటో నాకు కనుపించలేదు. వడివడిగా ఆ చోటనుండి వెళ్లిపోయింది.

నేను మాత్రం ఏమాత్రం జాలిపడలేదు. యుద్ధంలోనూ, ప్రేమలోనూ జాలి, దయలకు స్థానం ఉండకూడదని నేనెక్కడో చదివాను.

అంతేకాదు, ఆ రోజునుండి రమేష్ మీద నా పట్టు బిగింపేందుకు అప్పుడప్పుడు నా 'బర్త్‌డే' జరుపుకునేదాన్ని. నెలకోసారి అతడికి 'బర్త్‌డే' వచ్చేది.

అలా ఓ సంవత్సరం పైగానే గడిచిపోయింది.

★ ★ ★

ఆ వార్త వినడంతోనే నా కాలికింద భూమి కంపించినట్లనిపించింది. ఆకాశం గిర్రున తిరిగిపోతున్నట్టనిపించింది. అసలు.. అసలా వార్త నిజమేనా? అనుకున్నాను.

పరుగు పరుగున వెళ్లి రమేష్‌ని కలిసాను.

''రమ్మీ.. రమ్మీ...నేను..నేను విన్నది నిజమేనా?''

''ఏం విన్నావో తర్వాత చెపుదువుగానీ, ముందు ఇదుగో నా వెడ్డింగ్ కార్డ్. నీ బెంచ్ మేట్ లీలతో జరగబోతున్న నా పెళ్లికి నువ్వు తప్పకుండా రావాలి'' అతడు నా చేతిలో వెడ్డింగ్ కార్డ్ పెట్టాడు.

''రమ్మీ.. రమేష్! ఏమిటిది?'' అని మాత్రమే అనగలిగాను.

''పెళ్లి'' అని ఆగి నా ముఖంలోకి చూసి ఆశ్చర్యపోతున్నట్టు ముఖం పెట్టాడు. ''నాకు పెళ్లి జరగబోతుంటే బాధపడిపోతున్నట్టు నీ ముఖంలో ఆ ఫీలింగ్ ఏంటి?''

''అది కాదు రమేష్, మనిద్దరం...'' ఏమనాలో నాకర్థం కావటం లేదు.

''ఊ ! మనిద్దరం?'' అతడు రెట్టించాడు.

''అదే.. ఒకరికొకరం అర్పించుకుని..'' నేను పెదవులు బిగపట్టాను.

అతడు కొద్ది క్షణాలు మౌనంగా ఉన్నాక అడిగాడు. ''ఒక్క విషయం చెప్పు నీరజా! ఏ రోజయినా నేను నిన్ను పెళ్లాడతానని మాట ఇచ్చానా?''

''మాట ఇవ్వకపోవచ్చు. మన మధ్య ఆ ప్రస్తావన రాకపోవచ్చు. కాని..నేను, నన్ను నేనుగా నీకు ఎందుకు అర్పించుకున్నానో తెలియదా?'' అడిగాను.

''జస్ట్! నీకు ఇష్టమనుకున్నాను. ఇష్టపడి వచ్చి ఒడిలో వాలినదాన్ని వద్దు పొమ్మనడానికి నేనేం ప్రవరాఖ్యుడిని కాను. నీ కోరిక తీరుస్తూ, నేనూ కాస్త ఎంజాయ్ చేసాను-దట్సాల్.''

లాగి అతడి చెంప పగలగొట్టాలనిపించింది. అతడి జుట్టు పట్టుకుని ఈడ్చి, నలుగురిలోనూ అవమానపడేలా చేయాలనిపించింది. కానీ..నలుగురిలో పెడితే అందరూ నన్నే తప్పుపడతారేమో! అతడికి ఆ అవకాశం ఇచ్చినదాన్ని నేనే! నేనిచ్చిన అవకాశాన్ని అతడు సద్వినియోగం చేసుకున్నాడు. ఆ తర్వాత తన వైపున బలమైన వాదనతో, మరి కాస్త ఆత్మవంచనతో నన్ను వదిలించుకుంటున్నాడు. ఆలోచిస్తే నేనిప్పుడు నిస్సహాయురాలిని.

''చూడు నీరజా! మల్లెమొగ్గ చెట్టుమీద ఉన్నంతసేపు దాన్ని చూస్తూ ఆనందిస్తాడు మగవాడు. ఒకసారి చేతులోకొచ్చాక వాసన చూసి అవతల పారేస్తాడు. అది మగాడి నైజం... వెళ్లిరా''

ఓ 'చేదు నిజం' ఆలస్యంగా అర్థమైంది. మల్లెమొగ్గ లాంటిదాన్నని గర్వపడినందుకు తగిన శాస్తి జరిగింది. నా 'అహం' నన్ను అధఃపాతాళానికి తోసింది.

మౌనంగా వెనుతిరిగాను. ★

